పర్యాటకులు ఫుల్.. సౌకర్యాలు నిల్!

సగంలో నిలిచిన క్యాంటీన్



వచ్చిన పర్యాటకులకు క్యాంటీన్, తాగు నీటి కోసం భవనాన్ని నిర్మించ తలపెట్టారు. అది మధ్యలోనే నిలిచిపోయింది. దానిని ఇంత వరకు పూర్తి చేయలేదు. దీంతో బొగత జలపాతం వద్దకు వచ్చే పర్యాటకులకు కనీసం చాయ్, తాగు నీరు లభించడం లేదు.

మరుగునపడ్డ చిలుకల పార్కు



బొగత సందర్శనకు వచ్చే పర్యాటకుల పిల్లల కోసం పార్కు ఏర్పాటు చేశారు. ఆ పార్కులో పిల్లలతో పాటు పెద్దలు కూడా సేద తీరే వారు. అలాంటి పార్క్ నేడు కళావిహీనంగా మారింది. పార్కులో ఉన్న అన్ని రకాల వస్తువులు మరమ్మతులకు గురయ్యాయి.

మూలన పడ్డ జిఫ్ లైన్, జిఫ్ సైకిల్

జలపాతం వద్ద ఏర్పాటు చేసిన జిఫ్ లైన్, జిఫ్ సైకిల్ మున్నాళ్ల ముచ్చటగా మారాయి. ఇక్కడికి వచ్చే పర్యాటకుల్లో యువతీ, యువకులు జిఫ్‌లైన్, జిఫ్ సైకిల్‌పై సరదాగా గడిపే వారు అలాంటిది మూలన పడటంతో దాని ఊసే ఎత్తడం లేదు.




పని చేయని జిఫ్ లైన్



పని చేయని జిఫ్ సైకిల్

బొగతలో మౌలిక వసతుల కల్పనపై నిర్లక్ష్యం

● మరుగున పడుతున్న అభివృద్ధి



వాజేడు: తెలంగాణ నయగారగా పేరుగాంచిన బొగత జలపాతానికి పర్యాటకుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. రాష్ట్రం నుంచే కాకుండా పక్క రాష్ట్రాల నుంచి కూడా పర్యాటకులు ఈ జలపాతానికి చూడటానికి వస్తుంటారు. ప్రకృతి అందాల రమనీయతకు పర్యాటకులు పరవసించి పోతారు. కానీ, అంతగా అకట్టుకుంటున్న బొగతలో మాత్రం సౌకర్యాలు లేక పర్యాటకులు ఇబ్బందులు పడుతున్నారు. కనీస మౌలిక వసతులు కూడా బొగతలో కనిపించడం లేదు. గతంలో ఇక్కడ ఏర్పాటు చేసిన పలు అభివృద్ధిపై అధికారులు దృష్టిని నిలుపడం లేదు. దేశ విదేశాలకు బొగత జలపాతం పేరు చేరిన సమయంలో కరోనా రూపంలో అభివృద్ధికి ఆటంకాలు వచ్చాయి. నాటి నుంచి నేటి వరకు అభివృద్ధి చెందడం మాట అటు ఉంచితే అభివృద్ధి చేసిన పనులు కూడా మరమ్మతులు లేవు.

వెలగని సోలార్ లైట్లు



బొగత జలపాతం ఉన్న ప్రదేశంలో రహదారి వెంట సోలార్ లైట్లను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఒక్కటి కూడా వెలుగడం లేదు. అన్ని లైట్లకు సంబంధించిన కనెక్షన్లను తొలగించారు. సాయంత్రం సమయంలో విద్యుత్ వెలుగులతో కళకళ లాడే ప్రదేశం ప్రస్తుతం చిమ్మ చీకట్లతో ఉంటుంది.

పని చేయని బోరు



తాగు నీటి కోసం ఏర్పాటు చేసిన బోరు ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. బోరు పని చేయక పోవడంతో తాగు నీటికి పర్యాటకులు ఇబ్బందులు పడుతున్నారు. బయట నుంచి తాగు నీటికి కొనుక్కొని తెచ్చుకుంటున్నారు.

రెస్టారెంట్ బంద్



జలపాతం వద్దకు వచ్చే పర్యాటకులు భోజనానికి ఇబ్బందులు పడకుండా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెస్టారెంట్ నిర్మించి ప్రారంభించారు. కాని నేడు అది నడువడం లేదు. పర్యాటకులకు రెస్టారెంట్ నడిచిన సమయంలో భోజనం కోసం ఎలాంటి ఇబ్బందులు పడలేదు. ప్రస్తుతం బయటి నుంచి భోజనం తెచ్చుకుని తినల్సిన పరిస్థితి.

నడవని ఆటోలు



పర్యాటకులు లోపలికి ప్రవేశించిన తరువాత బొగత జలపాతం వద్దకు తరలించడం కోసం ఏర్పాటు చేసిన ఆటోలు ప్రస్తుతం నడవడం లేదు. ప్రస్తుతానికి అవి మరమ్మతులకు గురై మూలన ఉన్నాయి. వాటిని బాగు చేయించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు.

నివేదికలు పంపాం..

బొగత జలపాతం వద్ద చేపట్ట వలసిన కొత్త పనులు, అభివృద్ధి పనుల మరమ్మతు విషయంపై ఉన్నతాధికారులకు నివేదికలను పంపిచాం. అధికారుల నుంచి ఆదేశాలు రాగానే అభివృద్ధి పనులను చేపడుతాం. పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకుంటాం.

- చంద్ర మౌళి, రేంజర్

క్లుప్తంగా

గద్దర్‌కు ఘన నివాళి



చిట్యాల: విప్లవకారుడు, ప్రజా యుద్ధనౌక గద్దరన్న మృతిపై మండల కళాకారులు ఆదివారం మండల కేంద్రంలో అశ్రునివాళి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వర్ధమాన గేయ రచయితలు దాసారపు నరేష్, మ్యాదరి సునీల్, ఎంపీటీసీ దబ్బెట అనిల్, కళాకారులు శ్రీదేవి, పుల్లా ప్రతాప్, గడ్డం సదానందం, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

వాహన పత్రాలు కలిగి ఉండాలి



గణపురం: ప్రతీ వాహనదారుడు తప్పకుండా వాహన పత్రాలు కలిగి ఉండాలని ఎస్సై సాంబమూర్తి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జీపు, ఆటో వాహనదారులతో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రయాణికులపై డ్రైవర్లు మార్యాదపూర్వకంగా ఉండాలని కోరారు.

వాహనాల తనిఖీ



కాటారం: మండల కేంద్రంలో ఎస్సై2 సురేష్ ఆధ్వర్యంలో ఆదివారం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. మండల కేంద్రం మీదుగా వెళ్తున్న ప్రతి వాహనాన్ని ఆపి ప్రయాణికుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా పత్రాలు కలిగి ఉండాలని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. సివిల్, సీఆర్పీఎఫ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పరామర్శ



కాటారం: కాటారం మండలం గంగారానికి చెందిన బండం బాపురెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని ఆదివారం బీజేపీ నాయకులు పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి బాపురెడ్డి మృతిపై సంతాపం తెలిపారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి ఆదేశాల మేరకు మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి బండం మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మండలంలోని మోరంచపల్లి గ్రామంలో వరద ముంపు గురైన ఆరుగురికి స్నేహితులు అండగా నిలిచారు. 1984–85 సంవత్సరంలో చెల్పూర్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు తోటి స్నేహితులు వరదు ముంపునకు గురై ఇబ్బందిపడుతుండటంతో రూ.55 వేలు అందించారు.

మళ్లీ.. వరినాట్లు



మహాముత్తారం: గత 20రోజుల క్రితం మండలంలోని వివిధ గ్రామాల్లోని వరినాట్లు ముమ్మరంగా కొనసాగాయి. కానీ ఇటీవల కురిసిన అకాల వర్షానికి వాగులు, వంకలు పొంగిపొర్లడంతో పొలాల్లో వేసిన వరినాట్లు కొట్టుకుపోవడంతో పాటు ఇసుక మేటలు వేశాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కాగా, ఐదు రోజుల నుంచి మళ్లీ మండలంలోని కొర్లకుంట, మాదారం, మహాముత్తారం, వజినెపల్లి, కిష్టాపూర్‌తో పాటు వివిద గ్రామాలకు చెందిన రైతులు మళ్లీ రెండవసారి వరినాట్లు వేస్తు బిజీబిజీగా గడుపుతున్నారు.

సన్మానం



ఎస్సై రవికుమార్‌ను సన్మానిస్తున్న నాయకులు

మంగపేట: ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై రవికుమార్‌ను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. మండల పార్టీ అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు ఎస్సైని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు జగన్మోహన్‌రెడ్డి, శివప్రసాద్,కాంతారావు, చౌళం వెంకటేశ్వర్లు, ముఖర్జీ, నర్సింహారావు, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులు

వెంకటాపురం(కె): పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు రంజిత్ అన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. పంచాయతీ కార్మికులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె ఆదివారం 32వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ.. కార్మికులను పర్మనెంట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు తాటి శ్రీను, దేవర కొండ లక్ష్మణరావు, బుచ్చిబాబు, సమ్మయ్య, నాగేశ్వరావు, అనూష, తదితరులు ఉన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



ములుగు రూరల్: సరుకులు పంపిణీ చేస్తున్న తస్లీమా మహ్మద్



ఏటూరునాగారం: సరుకులు అందజేస్తున్న జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ముస్లింలు

ములుగు రూరల్: వరదల కారణంగా సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు సర్వర్ చారిటుబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షురాలు, భూపాలపల్లి సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ గోవిందరావుపేట మండలం ప్రాజెక్టునగర్‌లో సుమారు 80 బాధిత కుటుంబాలకు బియ్యంతో పాటు సరుకులను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రకృతి వైపరిత్యం కారణంగా ప్రాణ, ఆస్తి నష్టం కలుగడం బాధాకరమని అన్నారు. ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

ముస్లింల చేయూత

ఏటూరునాగారం: వరద బాధితులకు ముస్లిం మైనారిటీ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మల్యాల, కొండాయి, చెల్పాక, వీరాపురం, అల్లంవారిఘణపురం, గంటల కుంట వరద బాధితులకు ఏటూరునాగారం మండల కేంద్రంలోని పునరావాస కేంద్రాల్లో నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం, చాంద్‌ఖాన్, రియాజ్, అఫ్రోరోజ్, తాజ్, అఫ్జల్, గౌస్, అజ్మత్‌ఖాన్, ఇంతియాజ్, రఫీ, ముస్తాఫా, యాకూబ్, అన్వర్, అఫ్జల్ పాల్గొన్నారు.



సింగరేణి ఉద్యోగుల ఆధ్వర్యంలో..

సింగరేణి ఉద్యోగుల చేయూత

మండల కేంద్రంలోని వరద బాధితులకు కేటీకే ఓసీ 2 ప్రాజెక్టులోని సభ్యులు ఆదివారం నిత్యావసర సరుకులు, వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ రాంబాబు, డిప్యూటీమేనేజర్ శ్రీనాథ్, అండర్ మేనేజర్ రవి, ఓవర్‌మెన్లు శివకుమార్, సధాకర్, మనోజ్, నరేష్, మల్లారెడ్డి, బత్తుల వెంకటేశ్వర్లు, లక్ష్మినారాయణ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ ఆశయ సాధనకు కృషి



ఏటూరునాగారం: జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ప్రిన్సిపాల్



మంగపేట: తిమ్మంపేటలో..



ఏటూరునాగారంలో..

ఏటూరునాగారం: ప్రొఫెసర్ జయశంకర్‌సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గడదాసు సునీల్ అన్నారు. మండలంలో ఆదివారం జయశంకర్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సునీల్ మాట్లాడుతూ.. జయశంకర్ తెలంగాణ సాధనలో తన దైన ముద్ర వేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఎంపీపీ అంతటి విజయ, పీఏసీఎస్ చైర్మన్ కునూరి అశోక్ గౌడ్, నాయలకులు తుమ్మ మల్లరెడ్డి, మండల కార్యదర్శి పాషా, మేడారం ట్రస్టు బోర్డు డైరెక్టర్ సప్పిడి రామ్మూర్తి, తదితరులు ఉన్నారు.

ఎస్‌టీయూ ఆధ్వర్యంలో..

ఎస్‌టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మంచర్ల వీరభద్రం జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో వాంకుడోత్ రాంబాబు, మండల అడప రాజేందర్, ఉట్నూరి రాంబాబు, నాయుడు పాల్గొన్నారు.



ఏటూరునాగారం: జయశంకర్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

గురుకులంలో..

మండల కేంద్రంలోని గురుకుల క్రీడా కళాశాల, పాఠశాలలో ఆదివారం జయశంకర్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో లెక్చరర్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మంగపేట: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకోసం నిరంతరం శ్రమించిన తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడులకను ఆదివారం ఘనంగా నిర్వహించారు. తిమ్మంపేటలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆసంఘ అధ్యక్షుడు కటుకోజు ప్రశాంత్‌చారి, నాయకులు జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా వాళులర్పించారు. అదే విధంగా మండల కేంద్రంలోని ఎక్కటి సరోజిని శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రిన్సిపాల్ వెంకటయ్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు తునికి వెంకటేశ్వర్లు, సదానందచారి, రమణాచారి పాల్గొన్నారు.

ప్రహ్లాద్‌కు ఎమ్మెల్యే టికెట్ రావాలని ప్రార్థన



ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

మంగపేట: నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా దివంగత మంత్రి అజ్మీరా చందూలాల్ తనయుడు ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీరా ప్రహ్లాద్‌కు టికెట్ రావాలని కోరుతూ చర్చీలో పాస్టర్ దేవసహాయం, బార్నబస్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చందూలాల్ నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచారని, నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. తండ్రి బాటలోనే పయనిస్తున్న యువ నాయకుడు ప్రహ్లాద్‌కు టికెట్ ఇస్తే ఆయన గెలుపు ఖాయమని నియోజకవర్గం మరెంతో అభివృద్ధి చెందుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

మిర్చి తోట పనుల్లో రైతన్న బిజీ



మిర్చి విత్తనాలు నాటుతున్న రైతులు

వెంకటాపురం(కె): మిర్చితోట పనుల్లో రైతన్నలు బిజీ.. బిజీగా మారారు. రైతులు మిర్చి విత్తనాలు నాటే పనుల్లో నిమగ్నమైయ్యారు. మండలంలో సూమారు 10 వేల ఎకరాల్లో మిర్చి పంటను సాగు చేసుకునేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. దుక్కులు దున్నుకోవంటో పాటు విత్తనాలను నాటుతున్నారు.

రక్తదానంతో మరొకరికి ప్రాణదానం



రక్తదాన సర్టిఫికెట్ అందిస్తున్న ఎస్సై సురేష్

కన్నాయిగూడెం: రక్తదానంతో మరొకరికి ప్రాణదానం చేయవచ్చని ఎస్సై సురేష్ అన్నారు. మండంలోని ముప్పనపల్లి గ్రామ పంచాయతీలో చేయుత స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్గనైజర్ బుద్దె సందీప్ అధ్యక్షతన, సంస్థ జిల్లా అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్ పర్యవేక్షణలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. యువకులు అధిక సంఖ్యలో పాల్గొని రక్తందానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ.షాయక్ పాషా, ప్రవీన్, కుమ్మరి కుమార్, క్రాంతి, కరెడ్ల సాయి కృష్ణ, గణేష్, సుమన్, రమేష్, వంశీ, ఉప సర్పంచ్ తొంగలి రాంబాబు, మాజీ సర్పంచ్ అబ్బు బుచ్చయ్య, ఆస్పత్రి సిబ్బంది, మురళి, మల్లికాంబతో పాటు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోండి

వాజేడు: గృహలక్ష్మి పథకానికి మండల ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 10లోపు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు అందజేయాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారు ఇంటి స్థలానికి సంబంధించిన కాగితాలు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు ఎకౌంట్, కులం, ఆధాయం, నివాసం ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు.

సీసీ పాయె.. మట్టి మిగిలే!



సీసీ కొట్టుకుపోయి మట్టి తేలిన రోడ్డు

ఎస్ఎస్ తాడ్వాయి: ఇటీవల కురిసిన వర్షాలు, వరదలకు మండలంలోని వెంగళాపూర్ నుంచి గోనెపెల్లి వెళ్లే దారిలో ఉన్న రోడ్డుపై సీసీ కొట్టుకపోయి మట్టి మిగిలింది. గత మహాజాతర సందర్భంగా పీఆర్ శాఖ ఆధ్వర్యంలో వెంగళాపూర్ శివారు నుంచి గోనపెల్లి వెళ్లే దారిలో సీసీ రోడ్డు నిర్మించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలకు సుమారు 100 మీటర్ల వరకు రోడ్డుపై సీసీ బిల్లలుగా లేచిపోయింది. సీసీ రోడ్డు నిర్మాణంలో కింద కవరింగ్ కోసం వేసిన బ్లాక్ కవర్‌తో సహా సీసీ మొత్తం లేచిపోయింది. దీనిని చూసిన ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నాణ్యత లోపమా.. లేక వరద ప్రభావమా అనేది అనుమానంగా వ్యక్తమవుతుంది. మళ్లీ సీసీ రోడ్డు నిర్మాణానికి అధికారులు త్వరగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

రైతును కాటేసిన పాము



పాము కాటుకు గురైన నర్సింహారావు

వాజేడు: మండల పరిధిలోని బొమ్మనపల్లి గ్రామానికి చెందిన తొర్రెం నర్సింహారావు అనే రైతును పాము కాటు వేసింది. వివరాలు ఇలా ఉన్నాయి.. నర్సింహారావు మిర్చి నారు పోసిన తరువాత గింజలపై కప్పడం కోసం సమీప అడవిలో పాల మండలను తీసుకు రావడానికి వెల్లాడు. ఆ సమయంలో చెట్టు మీద ఉండే చిట్టు పరుగుడు(దుప్పి కొమ్ము) జాతికి చెందిన పాము కాటు వేసింది. విషయంం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వాజేడు ఆస్పత్రికి తరలించగా వైద్యంచేశారు. ప్రస్తుతం నర్సింహారావు కోలుకుంటున్నాడు.